05ATP27_05ATP27.qxd 22-11-2023 PM 11:23 Page 1



## 'సత్యసాయి'కు ఉరవకొండతో విడదీయరాని బంధం..!

-బాబా ధ్యానం చేసిన రాతిగుండుకు మందిరం నిర్మించి పూజలు
-నేడు శ్రీ సత్యసాయి 98వ జయంతోత్సవ ప్రత్యేకం

ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త



బాబా ధ్యానం చేసిన రాతిగుండువద్ద బాల సాయిబాబా విగ్రహంను ప్రతిష్టించిన దృశ్యం



పాఠశాల తరగతి గదిలో బాబా కూర్చోన్న ప్రదేశాన్ని పూజా మందిరంగా మార్చిన దృశ్యం

ప్రపంచ దేశాలకు ప్రేమ తత్వాలను చాటుతూ, కలియుగ దైవంగా కొలువబ డిన భగవాన్ శ్రీ సత్యసాయిబాబాకు ఉరవకొండతో విడదీయరాని బంధం ఉంది. తల్లిదండ్రులు పెట్టిన సత్యనారా యణరాజు పేరుతో పిలువబడి తన 14వ యేట శ్రీ సత్యసాయిబాబాగా ప్రకటించుకుంది ఉరవకొండలోనే. 1926 నవంబర్ 23న జిల్లాలోని పుట్టపర్తిలో పెదవెంకమరాజు, ఈశ్వరాంబ దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించిన సత్యనారాయణరాజు దాదాపు యేడాదిపాటు తన విద్యాభ్యాసం ఉరవకొండలోనే సాగించారు. బుక్కపట్నంలోని ఎలిమెంట్రీ పాఠశాలలో చదువుతున్న సత్యనారాయణరాజు 1943-44 విద్యాసంవత్స రంలో 1-7-1943లో పట్టణంలోని స్థానిక శ్రీకరిబసవ స్వామి బోర్డు ఉన్నత పాఠశాలలో 8వ తరగతిలో అడ్మిషన్ (సంఖ్య:422) పొందారు. పాఠశాలలో పండితుడిగా పనిచేస్తున్న సోదరుడు శేషమరాజు వద్దవుండి ఆయన విద్యాభ్యాసం కొనసాగించారు. ఆసమయంలోనే మౌనంగా వుండ టం, తనకు ఇష్టమైనప్పుడు పాఠశాలకు సమీపంలోని అబ్కారి ఇన్స్‌పెక్టర్ బంగళా ఆవరణంలోని పెద్ద రాతి గుండుపై కూర్చునేవారని చెబుతారు. 1940 అక్టోబర్ 20న పాఠశాలకు వెళ్లిన ఆయన తిరిగి వస్తూ ఇంటి వద్దకు రాగానే తన చేతిలోని పుస్తకాల సంచిని ఇంటిలోపలికి విసిరేసి "మాయ వీడినది, నేను సత్యనారాయణుడను కాను సత్యసాయి బాబాను నేను నా కర్తవ్యాన్ని నిర్వహించాల్సి వుంది, నన్ను నా భక్తులు పిలుస్తున్నారు, నేను వెళ్తున్నానంటూ" వెళ్లి అబ్కారి ఇన్‌స్పెక్టర్ బంగళా ఆవరణలోని రాతిగుండుపై కూర్చుండిపోయారు. 14 సంవత్సరాల బాలుడు ఈవిధంగా మాట్లాడటం చూసి శేషమరాజు భార్య ఆశ్చర్యం చెంది వారించేందుకు యత్నించారు. అయితే ఆయన ఎంతవారించినా వినకుండా వెళ్లి రాతిగుం డుపై ధ్యానంలో మునిగిపోయారు. భవబంధాలు వీడి తన భక్తుల కోసం నిర్వహించాల్సిన కర్తవ్యం కోసం వెళ్తున్నానని వెళ్లిన ఆయన విషయం ఉరవకొండ ప్రజలకు తెలిసి భక్తులు మెల్లమెల్లగా ఆయన కూర్చున్న స్థానం వద్దకు చేరుకోసాగారు. మానవజాతిని అసత్యంవైపు నుండి సత్యంవైపుకు, చీకటి నుండి వెలుగువైపుకు నడిపించే గురుచరణములను పూజించి దుర్భరమైన సంసార సాగరాన్ని దాటడానికి ప్రయత్నించడని ప్రభోదిస్తూ తొలిసారిగా "మానస భజరే గురు చరణం" అన్న భజన గీతాన్ని భక్తులతో ఆలపింప చేశారని చెబుతారు.

## సంక్షేమం కొనసాగాలంటే జగనే మళ్లీ సీయం కావాలి

-ఉరవకొండ మండలాధ్యక్షులు యం.నరసింహులు
-వెలిగొండలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ యం.నరసింహులు

ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగాలంటే వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డే మళ్లీ ముఖ్యమంత్రిగా ఉండా లని ఆయన్ను ప్రజలు మరోకమారు ఆశీర్వదిం చాలని ఎంపీపీ యం.నరసింహులు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం గ్రామ సర్పంచ్ వీరాంజినేయులు అధ్యక్షతన జరుగగా ఎంపీపీతోపాటు వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి ఈఓఆర్డీ పి.చంద్రమౌళి, కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.తేజోనాథ్, పార్టీ రూరల్ మండల అధ్యక్షులు బోయ సుంకన్న, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, సీనియర్ నాయకులు నాగప్ప, వడ్డే ఆంజినేయులు, ధనుంజయ, వడ్డే భీమేష్ హాజరయ్యారు. తొలుత పార్టీ జండాను ఆవిష్కరించిన అనంతరం గడిచిన నాలుగేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని వివరించే బోర్డును స్థానిక గ్రామ సచివాలయంలో అవిష్కరించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎంపీపీ యం.నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. వెలిగొండ సచివాలయం పరిధిలోనే గడిచిన నాలుగేళ్లలో 14.22 కోట్ల రూపాయలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఖర్చు పెట్టడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక వైసీపీ నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సత్యసాయి జయంతి సందర్బంగా విద్యార్థినులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

-హరిత దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో తట్రకల్లు కేజీబీవీలో నిర్వహణ



తట్రకల్లు కేజీబీవీలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త

సత్యసాయి జయంతిను పురస్కరించుకొని వజ్రకరూరు మండల పరిధిలోని తట్రకల్లు గ్రామంలోని కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం)లో బుధవారం హరిత దివ్యాంగుల సేవా సమితి విద్యార్థినులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించింది. ఈ సందర్బంగా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్‌నాయక్ మాట్లాడుతూ సత్యసాయి బాబా ప్రపంచనానికి ప్రేమ తత్వాలను చాటుతూ విద్యాసంస్థ లు, వైద్యాలయాలు, సంస్థలను నెలకొల్పి కోట్లాది మందికి విద్య, వైద్య, తాగునీటి ఇతరత్రా సౌకర్యాలు కల్పిస్తున్నారని అలాంటి మహనీయులను స్మరించుకోవడం మనందరి బాధ్యతన్నారు. సత్యసాయి జయంతిరోజు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, అనంతలక్ష్మి, మహాలక్ష్మి, చంద్రకళ, భార్గవి, అశ్విని, రేష్మా, సావిత్రిబాయి, కవితాబాయి, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

-కొనకొండ్లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించే బ్రోచర్లు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత స్థానిక స్థానిక లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గడప గడపకు వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, వ్యక్తిగత లబ్దిను వివరించే బ్రోచర్లను పంపిణీ చేసి స్థానిక ప్రజలతో సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్బంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో అర్హులై న్నా పథకాలు అందకపోయి ఉండవచ్చని అలాంటి వారికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఆయన్ను ఆశీర్వదించాల న్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనీల్‌కుమార్, ఈఓఆర్డీ సదాశివ, కార్యదర్శి శ్రీధర్‌రావు, ఉవో మధుకర్, హౌసింగ్ ఏఈ చెన్నారెడ్డి, వైకేపీ ఏపీఎం గుణశ్యామ్, ఎంపీపీ రమావత్ దేవిబాయి, మార్కెట్ యార్డు ఛైర్‌ప ర్సన్ బోయసుశీలమ్మ, పీఏసీఎస్ ఛైర్మెన్ సుధీర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షు లు సోమశేఖర్‌రెడ్డి, స్థానిక నాయకులు దాసరి గోవిందు, బోయ గోవిందు, సంజప్ప, చైతన్య, లింగరాజు, రంగనాథ్ యాదవ్, శివ, కిష్టప్ప, మండల నాయకులు ఉస్మాన్, ఖాజాపీరా, సామానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే రోగాలు దరిచేరవు..!

-సీజినల్ వ్యాధులపై ఆమిద్యాలో ఇంటింటి ప్రచారం

ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త



కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైద్యాధికారి, మలేరియా సబ్ యూనిట్ అధికారి తదితరులు

పరిసరాలతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించడం ద్వారా రోగాలు దరిచేరవని ఆరోగ్యంగా ఉంటారని రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎ.పావని, మలేరియా సబ్ యూనిట్ అధికారి బి.కోదండరామిరెడ్డి సూచించారు. మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో బుధవారం సీజినల్ వ్యాధుల నియంత్రణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడానికి ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. పంచాయతీ సహకారంతో గ్రామంలోని మురుగునీటి కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేయించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దోమల వ్యాప్తి ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాల వ్యాధులు వస్తాయని వివరించారు. ఈ సందర్బంగా ఇంటింటి లార్వా సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి.నాగరంగయ్య, హెల్త్ సూపర్‌వైజర్ జి.శేఖర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.ఎం.బాషా, హెల్త్ అసిస్టెంట్ జి.ముకుంద, ఎంఎల్‌హెచ్‌పీలు భవాని, భారతి, ఏఎన్‌ఎం చాముండేశ్వరి, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెన్నహోబిళంలో నాద నీరాజనం, అన్నమయ్య సంకీర్తనలు

-5వ రోజు కొనసాగిన ధర్మప్రచార వారోత్సవాల కార్యక్రమాలు

ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త



నాద నీరాజనం-అన్నమయ్య సంకీర్తనల దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్న హోబిళం లక్ష్మినరసింహ స్వామి సన్నిధిలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం కార్తీక దశమి బుధవారం స్వామివారికి నాద నిరాజ నం-అన్నమయ్య సంకీర్తన లు కొనసాగాయి. తొలుత ప్రధానాలయంలో స్వామి వారి మూలవిరాట్‌కు, స్థానిక కళ్యాణ వేదికపై శ్రీదేవి భూదేవి సమేత నృసింహస్వామివారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, కమీషనర్ సత్యనారాయణల ఆదేశాల మేరకు హిందూ ధర్మాన్ని మరింతగా వ్యాప్తి గావించడం కోసం ధర్మప్రచార వారోత్సవాలను నిర్వహించడం జరుగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన టీడీపీ మైనార్టీ నాయకుడు బెలగల్ షమ్ము

-పార్టీ కండువాకప్పి ఆహ్వానించిన యువనేత వై.ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త



యువనేత వై.ప్రణయ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన బెలగల్ షమ్ము

పట్టణానికి చెందిన టీడీపీ మైనార్టీ నాయకుడు బెలగల్ షమ్ము వైసీపీలో చేరారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి స్వగృహంలో ఆయన యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా యువనేత పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్బంగా బెలగల్ షమ్ము మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముస్లీం మైనార్టీలను ఎంతో ప్రోత్సాహిస్తున్నారని, నియోజకవర్గంలోనూ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అండగా ఉంటున్నారని ఆయన నాయకత్వంలో నడవాలని నిర్ణయించుకొని పార్టీలో చేరినట్లు తెలిపారు. యువనేత వై.ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ మైనార్టీ నాయకులు పార్టీలో చేరుతుండటంతో పట్టణంలో పార్టీ మరింత బలోపేతం అవుతోందని వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిను మరోమారు ముఖ్యమంత్రి చేసుకొని ఆయన లక్ష్యంగా పెట్టుకున్న 175 అసెంబ్లీ సీట్లకు 175 సీట్లు సాధించుకోవడమే ప్రస్తుతం మన ముందున్న లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు పామిడి జాకీర్, మండల కో ఆప్షన్ మెంబర్ పామిడి సలీమ్, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, వక్ఫ్ బోర్డు సభ్యులు జి.యం.ఎస్.మీరాన్‌బాషా, నాయకులు వడ్ల సలీమ్, అయ్యార్ దాదు, మద్దికేరి అన్వర్, ఎం.ఎ.జిలాన్, జండా జిలాన్, ఆర్.కె.ఖాజా, జి.యం.ఎస్.షాకీర్, సిలార్ శర్మస్, హెచ్.సద్దాం, పామిడి నూర్, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసత్యసాయి యూనివర్శిటీ స్నాతకోత్సవం

- ముఖ్యఅతిథులుగా హాజరైన రాష్ట్రపతి, గవర్నర్



బంగారు పతకాలు అందుకున్న విద్యార్థులతో రాష్ట్రపతి, గవర్నర్, యూనివర్శిటీ ఛాన్స్‌లర్, వైస్‌ఛాన్స్‌లర్, ఇతర ముఖ్యఅతిథులు



విద్యార్థులకు పతకాలను అందిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము




స్నాతకోత్సవంలో వేదికపై ఉన్న రాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యఅతిథులు




పుట్టపర్తి, నవంబర్ 22, ప్రభాతవార్త

భగవాన్ సత్యసాయిబాబా 98వ జయంతి ఉత్సవాలలో భాగంగా శ్రీసత్యసాయి యూనివర్శిటీ 42వ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ఈ స్నాతకోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గరవ్నర్ అబ్దుల్ నజీర్, శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లర్నింగ్ ఛాన్సలర్ కె.చక్రవర్తి, వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ బి.రాఘవేంద్రప్రసాద్, రాష్ట్ర స్త్రీ, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖా మంత్రి ఉషశ్రీ చరణ్, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీర్ ఆర్‌జె.రత్నాకర్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. తొలుత రాష్ట్రపతిని గవర్నర్ అబ్దుల్ నజీర్ దంతపులు, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, యూనివర్శిటీ ఛాన్సలర్ చక్రవర్తి తదితరులు రాష్ట్రపతికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రత్యేక బ్రాస్‌బ్యాండ్‌తో రాష్ట్రపతికి ఘనస్వాగతంపలికారు. అనంతరం యూనివర్శిటీ రిజిస్ట్రార్ కాన్వగేషన్ కోట్‌లను ముఖ్యఅతిథులకు అందజేశారు. వాటిని దరించిన ముఖ్యఅతిథులకు ఘనస్వాగతం పలుకుతూ వేదికపైకి తీసుకువచ్చారు. అక్కడ వైస్‌ఛాన్సలర్ ప్రారంభప్రసంగంచేశారు. అనంతరం శ్రీసత్యసాయి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ బి.రాఘవేంద్రప్రసాద్ కాన్వగేషన్ పొందిన విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో ప్రతిభకనబరచిన 21 మంది విద్యార్థులకు బంగారు పతకాలను రాష్ట్రపత్రి ద్రౌపది ముర్ము చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్రపతి, గవర్నర్‌లు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం జాతీయ గీతం ఆలపించడంతో కార్యక్రమాలు ముగిశాయి.





రాష్ట్రపతికి బ్రాస్‌బ్యాండ్ ద్వారా స్వాగతం పలుకుతున్న దృశ్యం, రాష్ట్రపతికి అభివాదం చేస్తున్న యూనివర్శిటీ ఛాన్స్‌లర్, వైస్‌ఛాన్స్‌లర్ తదితరులు

## బ్రూస్పేట పోలీసులచే మొబైల్ ఫోన్‌ల దొంగ పట్టివేత

- 48 సెల్‌ఫోన్‌ల స్వాధీనం

బళ్లారి, నవంబర్22, ప్రభాతవార్త;



పట్టుబడిన దొంగ నుంచి మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్న బ్రూస్పేట పోలీసులు

నగరంలోని బ్రూస్పేట పోలీస్ స్టేషన్ పోలీసులు బుధవారంనాడు తమ తనిఖీ కార్యాచరణలో మొబైల్ ఫోన్‌ల దొంగను అరెస్టు చేసి అతనిని నుంచి 48 వివిధ కంపెనీల మొబైల్ ఫోన్‌లు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు. బ్రూస్పేట సీపీఐ ఎం.ఎన్.సింధూర్, పీఎస్ఐ కె.సవితారాణి, క్రైమ విభాగం సిబ్బంది కేఎస్ఆర్‌టీసీ బస్టాండులో అనుమానస్పదంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తులు కారులో ఉండడం గమనించి పరిశీలిస్తున్న క్రమంలో కారులో నుంచి ముగ్గురు వ్యక్తులు పరారవడం కనిపించింది. కారులో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా లాగిబోయిన మనోహర్ కర్నూలు జిల్లా బింగదొడ్డి గ్రామ వాస్తవ్యుడిగా తెలిపినట్లు, పరారైన వ్యక్తుల గురించి విచారించగా నాని, శివ కర్నూలుకు చెందిన వారిగా, మరొక వ్యక్తి పవన్ కొండపేటడోన్‌కు చెందిన వాడిగా తెలిపినట్లు ప్రకటనలో పోలీసులు తెలిపారు. పట్టుబడిన మనోహర్‌ను మరింత విచారణ చేయగా, ఎర్టిగా కారులో వివిధ కంపెనీలకు చెందిన 48 మొబైల్ ఫోన్‌లు పోలీసులు జరిపిన సోదాలో లభించినట్లు, వాటి గురించి విచారణ చేయగా, బళ్లారి, హొస్పేట, గంగావతి బస్టాండ్‌లలో, ఇతర స్థలాల్లో సంవత్సరం కిందట ఈ నలుగురు వ్యక్తులు చోరీ చేసినట్లు అంగీకరించినట్లు తెలిపారు. స్వాధీన పరుచుకున్న మొబైల్ ఫోన్‌ల విలువ రూ.5,24,700 కాగా, చోరీకి ఉపయోగించిన ఎర్టిగా కారు నంబర్ ఏపీ35ఏఎఫ్-7253ను స్వాధీన పరుచుకున్నట్లు చెప్పారు. దీని విలువ రూ.3 లక్షలు ఉంటుందని, నిందితుడి నుంచి మొత్తం రూ.8,24,700 విలువైన వస్తువులను స్వాధీన పరుచుకున్నట్లు జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌బండారు తెలిపారు. సిటీ డీయస్పీ హెచ్.శేఖరప్ప మార్గదర్శకంలో బ్రూస్పేట సీపీఐ ఎం.ఎన్.సింధూర్, పీఎస్ఐలు కె.సవితారాణి, జి.సుబ్రహ్మణ్యం, ఏఎస్ఐ హొన్నూరప్ప, హెడ్‌కానిస్టేబుళ్లు శ్రీనివాస్, ఉమేష్‌రెడ్డి, మహబూబ్, పోలీసులు కె.శివరాజ్‌కుమార్, రామంజిని, గొల్లరదాసప్ప, జి.జయశ్రీ ఈ కార్యాచరణలో పాల్గొన్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసును చేధించి నిందితుడిని అరెస్టు చేసిన పోలీసుల కార్యాచరణను జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు, ఏఎస్పీ కె.పి.రవికుమార్‌లు అభినందించారు.

## జనవరి నుంచి మద్దతు ధరపై పంట ఉత్పత్తుల కొనుగోళ్లు

- డిశంబర్ 1 నుంచే రైతుల పేర్లు నమోదు చేయాలి ; ఏడీసీ మహ్మద్‌జుబేరా



జిల్లా టాస్క్‌ఫోర్స్ సమితి సభలో ప్రసంగిస్తున్న ఏడీసీ మహ్మద్‌జుబేరా

బళ్లారి, నవంబర్22, ప్రభావార్త;

జిల్లాలో కనీస మద్దతు ధర యోజన కింద వరి, రాగి, జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తాము పండించిన పంటలను నమోదు చేసుకునేందుకు డిశంబర్ 1వ తేదీ నుంచి అవకాశం కల్పించినట్లు అదనపు జిల్లాధికారి మహ్మద్‌జుబేరా తెలిపారు. జిల్లాధికారి కార్యాలయం సభా భవనంలో బుధవారం జరిగిన 2023-24 సంవత్సరపు కనీస మద్దతు ధర యోజన కార్యాచరణ జిల్లా టాస్క్‌ఫోర్స్ సమితికి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు, మద్దతు ధరతో రాగి, జొన్న పంటలను కూడా కొనుగోలు చేయడం జరుగుతుంది. ఈ అవకాశం వినియోగించుకునేందుకు రైతులు డిశంబర్ 1వ తేదీ నుంచి ఆయా రైతు సంపర్క కేంద్రాల్లో, కొనుగోలు కేంద్రాలు గల ఏపీఎంసీలో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియను 2024 జనవరి 1వ తేదీ నుంచి ప్రారంభమై 2024 మార్చి నెలాఖరి వరకు కొనుగోలు ప్రక్రియ జరుగుతుందన్నారు. ఇందుకు అవసరమైన రిజిస్ట్రేషన్, కొనుగోలు ఏర్పాట్లు పంట ఉత్పత్తుల సేకరణకు గోదాములను సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. వరి క్వింటాల్‌కు రూ.2183, గ్రేడ్-ఏ వరి ధాన్యం రూ.2203, రాగి రూ.3846, హైబ్రిడ్ తెల్లజొన్నకు రూ.3180, మాల్దండి తెల్లజొన్నకు రూ.3225 చొప్పున మద్దతు ధరలుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఆయా తాలూకాల్లోని ఏపీఎంసీ యార్డుల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు వ్యవసాయశాఖ నుంచి ఇప్పటికే జారీలోకి తీసుకొచ్చిన ఫ్రూట్స్ సాంకేతిక విధానంతో రైతులు ఐడీ సమాచారాన్ని పొంది వ్యవసాయశాఖ సమకూర్చిన పంట సమాచారం ప్రకారం కనీస మద్దతు ధర యోజన కింద పేర్లు నమోదు చేసుకుని రైతుల నుంచి పంటలను కొనుగోలు చేయాలని సభలో హాజరైన అధికారులకు సూచించారు. జిల్లా ఆహార సరఫరాశాఖ వినియోగదారుల వ్యవహారాలశాఖ జాయింట్ డైరెక్టర్ షకీనా, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ దయానంద్, కేఎఫ్‌సీఎఫ్‌సీ జిల్లా మేనేజర్, కర్ణాటక సహకార విక్రయ మహామండలి మేనేజర్, ఏపీఎంసీ అధికారులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## భూమి కోల్పోయిన రైతులకు న్యాయం కల్పించాలంటూ పాదయాత్ర



బళ్లారిలో కుడితిని నుంచి పాదయాత్ర చేసుకుంటూ బాధిత రైతుల ర్యాలీ ప్రదర్శన

బళ్లారి, నవంబర్22, ప్రభాతవార్త;

ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు, దేవదాసీ మహిళలకు, మిట్టల్, బ్రహ్మిణి, ఎన్ఎండీసీ పరిశ్రమల కోసం బలవంతంగా భూస్వాధీనం చేసుకొని తగిన పరిహారం ఇవ్వకుండా యాజమాన్యాలు చేసిన మోసంపై తగు చట్టరీత్యా చర్యలు తీసుకొని రైతులకు న్యాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ కర్ణాటక రాష్ట్ర దేవదాసీమహిళల విమోచన సంఘం బళ్లారి జిల్లా శాఖ, భూ బాధితుల పోరాట సమితిల నేతృత్వంలో కుడితిని నుంచి బళ్లారి జిల్లాధికారి కార్యాలయం వరకు పాదయాత్ర చేపట్టారు. దేవదాసీ మహిళల విమోచన సంఘం రాష్ట్రశాఖ గౌరవాధ్యక్షుడు యు.బసవరాజ్, ఉలిగమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాళమ్మల నేతృత్వంలో దేవదాసీ మహిళలు, భూబాధితుల పోరాట కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జిల్లాలోని బళ్లారి, కురుగోడు తాలూకాలకు చెందిన కుడితిని, హరిగినడోనీ, వేనివీరాపుర, కొళగల్, జానేకుంట, ఎర్రంగళి, సిద్ధమ్మనహళ్లి గ్రామాలకు చెందిన నిరుపేద రైతులకు చెందిన వేలాది ఎకరాలను పైన పేర్కొన్న కంపెనీలు స్వాధీన పరుచుకున్నాయని, అయితే న్యాయయుతంగా వాటికి అందజేసిన పరిహార మొత్తం ఇవ్వకుండా తక్కువ ధరతో భూములు కొనుగోలు చేశారని, దీనివల్ల తాము విలువైన భూములు కోల్పోయి నష్టానికి గురైనట్లు, తమ భూముల్లో పరిశ్రమలుకూడా ఏర్పాటు చేయలేదని, దీంతో తమకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయని వాపోయారు. వినతి పత్రాన్ని జిల్లాధికారి కార్యాలయం అధికారికి ప్రదర్శనకారులు అందజేశారు. ఈ సందర భంలో సీఐటీయూ నాయకులు ఎం.తిప్పేస్వామి, పంపన్న, ఎంపీ తిమ్మప్ప, మరియప్ప, దేవదాసీ మహిళల విమోచన సంఘం ప్రధాన కార్యదర్శి మాలమ్మ, ఎ.స్వామి, గంగమ్మ, హులిగమ్మ, దేవి, దేవమ్మ, హనుమక్క, హంపమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మంచి చేయాలన్నదే సీయం జగన్ ఆలోచన

**-ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**

ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త


సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించే బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

రాష్ట్రంలోని పేదలందరికీ మంచి చేయాలన్నదే ముఖ్యమంత్రి వై.ఎస్.జగనో మ్హన్‌రెడ్డి ఆలోచనని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామ సచివాలయంలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత గ్రామంలో వైకాపా జండాను ఆవిష్కరించిన అనంతరం స్థానిక గ్రామ సచివాలయం-2వద్ద గడిచిన నాలుగేళ్లలో ప్రజలకు వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా 32 కోట్ల రూపాయలు లబ్ది చేకూరినట్లు వివరించే బోర్డు ఆవిష్కరించి బ్రోచర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ విద్య, వైద్యానికి పెద్దపీట వేశారని పేదవారు చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు అయితే ఆ కుటుంబం కష్టాలు తీరుతాయని ఆయన ఎన్నో కార్యక్రమాలను అమలు చేశారన్నారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని జగన్ మరోమారు సీయంను చేసుకోవడం మనందరి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# కుల గణనను పకడ్బందీగా నిర్వహించండి

**- శిక్షణా కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కుష్బూ కొఠారి**

ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త


శిక్షణలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి కుష్బూ కొఠారి

ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభమయ్యే కుల గణనను పకడ్బందీగా నిర్వహించి యాప్‌లో పొందుపర్చిన విధంగా అన్ని వివరాలను తప్పక సేకరించాలని మండల ప్రత్యేకాధికారి కుష్బూ కొఠారి సూచించారు. పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కుల గణనపై సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరుగగా ప్రత్యేకాధికారితోపాటు మండల తహశీల్దార్ జి.శ్రీధరమూర్తి, ఈఓఆర్డీ పి.చంద్రమౌళి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి కుష్బూ కొఠారి మాట్లాడుతూ కుల గణనలో పేరు, చిరునామా, కులం, వర్గం, నివశిస్తున్నది ఇంటిలోనా, పూరి గుడిసె, డాబా ఇల్లు, డూప్లెక్స్ హౌస్, అపార్టు మెంట్ ఇల్లు, ఉద్యోగం, వృత్తి, పశువులు, రేషన్‌కార్డు ఉందా లేదా, వ్యవసాయ భూమి, గ్యాస్ కనెక్షన్ ఉందా లేదా, కిరోసిన్ వినియోగిస్తున్నారా, వంట చెరుకును వినియోగిస్తున్నా, కుటుంబంలో ఎంతమంది ఉన్నారు, ఎవరైనా చనిపోయారా వారి పేర్లు, చదువు వివరాలు యాప్‌లో నమోదుచేసి చివర్లో ఫోటో తీసుకొని అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. వారం రోజులపాటు కుల గణన పూర్తి చేయాల్సి ఉంటుందని యాప్‌లో మరిన్ని చేర్పులు-మార్పులు ఉంటే అప్‌డేట్ చేస్తామని కుష్బూ కొఠారి వివరించారు.

# గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన చైర్మన్ ఎల్‌ఎం ఉమామోహన్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త


గ్రంథాలయాన్ని తనిఖీ చేస్తున్న చైర్మన్ ఎల్‌ఎం ఉమామోహన్‌రెడ్డి

మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి గ్రంథాలయమును బుధవారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్‌.ఎం.ఉమామోహన్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా గ్రంథాలయానికి సంబంధించిన పలు రికార్డులు పరిశీలించి, గ్రంథాలయ పన్ను వసూలుకు కృషి చేయవలసిందిగా తెలియజేశారు. అనంతరం గ్రంథాలయం యొక్క పనితీరును, అందుబాటులో ఉన్న పుస్తకములను మొదలగు సౌకర్యాలను గ్రంథాలయానికి వచ్చిన పాఠకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి జి.కృష్ణయ్య పాఠకులు పాల్గొన్నారు.

# 15.42 కోట్లతో చెరువు పునరుద్ధరణ పునులకు ప్రతిపాదనలు - ఇరిగేషన్ ఏఈ

అగళి, నవంబర్ 22 ప్రభాతవార్త

అగళి మండలంలోని చెరువుల పునరుద్ధరణకు 15.42కోట్ల ప్రతిపాదనలను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపినట్లు ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. అగళి మండలానికి నీళ్ల చేరే సువర్ణముఖి నదికి హొసహళ్లి వద్ద డైవర్షన్ ఛానెల్ కాంక్రీట్ నిర్మాణం కూడా ఇందులో దాదాపు 7 కోట్లు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అదే విధంగా ఎంఎం పాళ్యం మధూడి వద్ద సర్ఫేస్ డ్యాం నిర్మాణాలకు కూడా 2.50 కోట్లతో ప్రతిపాదనలను పంపినట్లు తెలిపారు. అదే విధంగా చెరువు కట్టల బలోపేతం, తూముల మరమ్మత్తు ఇలా చెరువుల పునరుద్ధరణకు ఈ 15.42 కోట్లలోనే ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఇరిగేషన్ ఏఈ తెలిపారు. మంజూరు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.నిధులు మంజూరు అయ్యేదెప్పుడు పనులు ప్రారంభమయ్యేదెప్పుడని, ఇప్పటికే పుణ్యకాలం పూర్తి అయిందని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# కోట్లు ఖర్చు పెట్టారు మదర్ ప్లాంట్ మూత వేశారు

అగళి, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలకేంద్రమైన అగళి సంతమార్కెట్‌లో దాదాపు 3 కోట్లు ఖర్చు చేసి మదర్‌ప్లాంట్ నిర్మించారు. ప్రజలకు మంచి నీటిని అందించాలన్న ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసి మదర్‌ప్లాంట్ రెండు నెలలుగా మూత పడింది. ప్రజల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన మదర్‌ప్లాంట్ మూత పడటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సదరు ప్లాంట్‌కు బోర్లు తవ్వించి అక్కడి ను ంచి వాటర్‌ను ఫిల్టర్ చేసి ట్యాంకర్ల ద్వారా 18 గ్రామాలకు సరఫరా చేయడం నీటిని సరఫరా చేయడం దీని ఉద్దేశ్యం. కానీ నెలల కొద్ది మూత పడటంతో ఇబ్బందులు తప్పడం లేదు. మూత పడిన మదర్‌ప్లాంట్‌ను పునరుద్ధరించాలంటే దాదాపు 3 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిసింది. దాంట్లో పేరుకుపోయిన ఫ్లోరైడ్‌ను, ఇతరాత్ర వాటిని శుభ్రం చేసి పునరుద్ధరించడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఈ విషయం ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ మనునాయక్‌ను ప్రభాతవార్త ప్రశ్నించగా మదర్‌ప్లాంట్‌లో నీటిని ఫిల్టర్ చేయడానికి ఉన్న బోర్లలో నీటి మట్టం తగ్గిపోవడంతో అది పని చేయడం లేదని, నీరు లేకపోవడమే ప్రధాన కారణమని డిఇ తెలిపారు. కోట్లాదిరూపాయలు ఖర్చు పెట్టి ఇలా మూత వేయడం ఎంత వరకు సమంజసమని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సత్వరమే బోరును తవ్వించి మదర్‌ప్లాంట్‌కు నీటిని ఏర్పాటు చేస్తామని డిఇ తెలిపారు. మదర్‌ప్లాంట్ మెయింటెనెన్స్‌ను మిత్ర సంస్థ వారికి అప్పగించినట్లు డిఇ తెలిపారు. 5 సంవత్సరాల వరకు అది చెడిపోయినా, దాని మరమ్మత్తు బాధ్యత మిత్ర గ్రూపు వారే చూసుకుంటారని డిఇ తెలిపారు.

# టీడీపీ మద్దతుదారులకు మాత్రమే తొలగింపు నోటీసులు ఇస్తున్నారు..!

**-రాజకీయ పార్టీల సమావేశంలో ఆరోపించిన తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు-ఫారమ్-7 అభ్యంతరాల జాబితాలు అడిగినా ఇవ్వడంలేదన్న బీజేపీ ప్రతినిధి-కాగితాల్లోని అంకెలకు, వాస్తవానికి పొంతనలేదన్న కాంగ్రెస్, జనసేన ప్రతినిధులు-షిఫ్ట్, మ్యారేజ్ ఉమెన్స్ ఓటర్లు 1,779 మందికి నోటీసులిచ్చామన్న అధికారులు**

ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త


తహశీల్దార్ జి.శ్రీధరమూర్తి అధ్యక్షతన జరిగిన రాజకీయ పార్టీల సమావేశం దృశ్యం

టీడీపీ మద్దతుదారులైన షిఫ్ట్, మ్యారేజ్ ఉమెన్స్‌కు మాత్రమే ఓటు తొలగింపునకుగాను నోటీసులు ఇస్తున్నారని టీడీపీ ప్రతినిధులు ఎస్.విజయబాస్కర్, మోపిడి గోవిందు, కె.ఖలంధర్ ఆరోపించారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం తహశీల్దార్ జి.శ్రీధరమూర్తి అధ్యక్షతన రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించగా ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ జి.మునీంద్ర, సీనియర్ సహాయకులు యం.బి.సాయిక్రిష్ణవంశీ వివిధ పార్టీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు చంద్రశేఖర్, సోనియా శీనా మాట్లాడుతూ మీరిస్తున్న కాగితాల్లోకి అంకెలకు వాస్తవానికి పొంతనలేదని వాపోయారు. బీజేపీ నాయకులు యం.హరిప్రసాద్‌చౌదరి మాట్లాడుతూ ఫారమ్-7 అభ్యంతరాల జాబితాలు ఇవ్వాలని ఇప్పటికే అనేకసార్లు అన్ని పార్టీలు కోరడం జరిగిందని ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జి.శ్రీధర మూర్తి, ఈడీటీ జి.మునీంద్ర మాట్లాడుతూ నియోజకవర్గంలోని 5 మండలాలకు సంబంధించి ఇప్పటివరకు ఫారమ్-7 ఓట్ల తొలగింపుల కోసం 6,794 దరఖాస్తులు అందగా అందులో 533 దరఖాస్తులను తిరస్కరించి 2,961 దరఖాస్తులను ఆమోదించామన్నారు. 3,588 దరఖాస్తులపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అందులోని 728 షిఫ్ట్ కేసులకు, 1,051 మ్యారేజ్ ఉమెన్స్ కేసులకు ఫారమ్-8బి కింద స్పీడ్ పోస్టు ద్వారా నోటీసులు పంపడం జరిగిందన్నారు. ఎన్నికల సంఘం నుంచి డీఎస్సీలు ఒకే పేరు, చిరునామాఉన్న 951ఓట్లు, ఒకేఓటరుకుచెందిన ఒకటికంటే ఎక్కువ ఫోటోలతో వున్న 7,231 ఓట్ల వివరాలు అందాయని వాటని పరిశీలించి నోటీసులు ఇవ్వడానికి చర్యలు తీసుకొంటున్నామని వివరించారు. ఫారమ్-6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదుకు 10,687 దరఖాస్తులు రాగా అందులో 6,365 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందన్నారు. ఫారమ్-8 కింద 8,633 దరఖాస్తులు రాగా అందులో 7,493 దరఖాస్తులను ఆమోదించామని వివరించారు. ఈ సమావేశంలో వైసీపీ ప్రతినిధులు బోయ సుంకన్న, బి.ఆసీఫ్, బీఎస్పీ ప్రతినిధి యం.రాము తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా పనులు జరిగి ఉంటే చెరువుకు నీళ్లు చేరేవి

అగళి, నవంబర్ 22 ప్రభాతవార్త

కృష్ణ నది జలాలు అగళి మండలంలోని చెరువులోకి ఎప్పుడు వస్తాయోనని సర్వసభ్య సమావేశంలో ఇరిగేషన్ ఏఈని సభ్యులు ప్రశ్నించగా అందుకు స్పందించిన ఏఈ నాలుగేళ్లుగా హంద్రీనీవా పనులు మండలంలో జరగలేదని పనులు జరిగి ఉంటే ఆ జలాలు మండలంలోని చెరువులోకి వచ్చేవని ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని కోడిపల్లి చెరువుకు హంద్రీనీవా నీరు చేరితే.. అక్కడి నుంచి అగళి చెరువుకు నీరు చేరుతుందని, పనులు నత్తనడకన నాలుగేళ్లుగా జరగక పోవడంతో మండలంలోకి కృష్ణ జలాలు రాలేదని, ఇరిగేషన్ ఏఈ తెలిపారు.

# నేటి నుండి అయ్యప్ప దేవాలయంలో నిత్యాన్నదానం

మడకశిర నవంబర్ 22 ప్రభాతవార్త:




సూర్యప్రకాష్ (ధర్మవరం సూరి)

పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో నేటి నుండి నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా యధావిధిగా కీ॥శే॥ శ్రీ చలపతి గురుస్వామి సంస్మరణదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 23వ తేదీన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. ఆలయకమిటీ వారు మాట్లాడుతూ పట్టణంలో కార్తీకమాసం ప్రారంభమైనప్పటినుండి అయ్యప్ప మాలాధారాణ ప్రారంభమైనదని, ప్రతి సంవత్సరం అంతకంతకూ అయ్యప్ప భక్తులు పెరుగుతున్నారని ఇప్పటికే మాల ధరించే భక్తులసంఖ్య గణనీయంగా పెరిగిందనిఅన్నారు. ఇకదేవాలయంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలు, భజనలతో స్వామి సేవలో పాల్గొని అనేక మంది భక్తులు తమవంతు సేవలను అందిస్తున్నారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా సూర్యప్రకాష్ అయ్యప్పస్వామికి తనవంతుగా నిత్యాన్నదానం సేవలో సహకారం అందిస్తూ వస్తున్నాడు. ఈ సంవత్సరం కూడా నిత్యాన్నదానంకు తనవంతుగా మండలకాలంకు సరిపడా బియ్యాన్ని అందిస్తున్నారు. డాక్టర్ సతీష్‌కుమార్ మండలకాలంకు సరిపడా కందిపప్పును అందిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఈనెల 23 నుండి జనవరి 12వ తేదీ వరకు నిర్వహిస్తామని భక్తులందరు అయ్యప్ప స్వామి సేవలో పాల్గొనాలని వారు కోరారు.

# నివారణయే తప్పా చికిత్స లేదు

గుత్తి, నవంబర్ 22 ప్రభాతవార్త


పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

నివారణయే తప్పా చికిత్స లేని ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని ఎయిడ్స్ విభాగం కౌన్సిలర్ వెంకటేష్ సూచించారు. హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఏపి గురుకుల పాఠశాలలో ఎయిడ్స్ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రభుత్వం అందించే వైద్యసేవల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్ రమేష్, సందీప్, కవిత, టీచర్ నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పేదబ్రాహ్మణులకు వస్త్రాలు పంపిణీ

గుత్తి, నవంబర్ 22 ప్రభాతవార్త

భగవాన్ సత్యసాయి జయంతి వేడుకలను పురస్కరించుకుని బుధవారం స్థానిక శ్రీషిరిడిసాయిబాబా దేవస్థానంలో సత్యసాయిసేవా సమితి ఆధ్వర్యంలో దాదాపు 20 పేద బ్రాహ్మణకుటుంబాలకు దుస్తులు పంపిణీ చేశారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి బాలవికాస్ చిన్నారులతో సాంసంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ రమణ, విశ్వనాథ్, రాజేంద్ర, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.


బ్రాహ్మణులకు దుస్తులు అందచేస్తున్న దృశ్యం

# పురాతన కట్టడాలను పరిరక్షించాలి

గుత్తి, నవంబర్ 22 ప్రభాతవార్త


ఎడికి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

పట్టణంలో శతాబ్దాల చరిత్ర కలిగిన పురాతన కట్టడాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని గుత్తికోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పురావస్తుశాఖ కార్యాయలంలో బుధవారం ఆయన అసిస్టెంట్ డైరెక్టర్ రంజితకు వినతిపత్రం అందచేశారు. పర్యాటకపరంగా అభివృద్ధి పరిచేందుకు చేపట్టిన ప్రతిపాదనలు అమలులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

విడపనకల్లు, నవంబర్ 22 ప్రభాతవార్త


క్షయరోగులకు పౌష్టికాహారం కిట్లను అందచేస్తున్న దృశ్యం

మండలంలోని పాల్తూరు పిహెచ్‌సి పరిధిలోని క్షయ రోగులకు పౌష్టికాహారాన్ని వైద్యాధికారిణి డాక్టర్ బి.అరుణకుమారి, సర్పంచు బ్యూలారాణి శుక్రవారం అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతి నెలా క్షయ రోగులకు 9 రకాల పౌష్టికాహారం సరుకులు అందచేయడం జరుగుతోందన్నారు. క్షయ రోగులు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా మందులు వినియోగించడం ద్వారా వ్యాధిని నివారించవచ్చని డాక్టర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి సూపర్‌వైజర్ కుళ్లాయమ్మ, పిహెచ్‌సి సిబ్బంది నాగమ్మ, వైసిపి నాయకుడు రాజశేఖర్, ఆశాకార్యకర్తలు, పాల్గొన్నారు.

# పరిటాల కోటకు నేడు రామ్మోహన్ నాయుడు రాక

తాడిమర్రి, నవంబర్ 22 ప్రభాతవార్త


నిడిగల్లులో వేదిక ఏర్పాట్లను పరిశీలిస్తున్న పరిటాల శ్రీ రామ్

ధర్మవరం నియోజక వర్గంలోని పరిటాల కోటకు శ్రీకాకుళం ఎంపి రామ్మోహన్‌నా యుడు గురువారం వస్తున్నట్లు పరిటాల శ్రీ రామ్ తెలిపారు. పరిటాల మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత 15 రోజులుగా తాడిమర్రి మండలంలో జరుగుతున్న మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించడానికి ఆయన వస్తున్నట్లు తెలిపారు. బత్తలపల్లి నుంచి తాడిమర్రి మండలం నిడిగల్లు గ్రామం వద్ద ఆయన రాకకోసం బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నిడిగల్లు గ్రామంలో జరిగే మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని నిడిగల్లు గ్రామంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధర్మవరం నియోజకవర్గంలో వైకాపా నాయకులు చీనీ చెట్లను అడ్డంగా నరికి రైతుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తున్నారని, ఇందుకు వ్యతిరేకంగా తాను మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఈ కార్యక్రమం హాట్ టాపిక్‌గా మారడంతో యువనేత రామో మ్హన్‌నాయుడు ఆసక్తి కనబర్చడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశ: కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, కందికుంట వెంకట ప్రసాద్, మరికొంత మంది తెలుగుదేశ ంపార్టీ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరు అవుతారని ఆయన తె లిపారు. గురువారం జరిగే ఈ కార్యక్రమం రాష్ట్రస్థాయిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వేదిక ఏర్పాట్లను భోజన వసతిని కార్యకర్తల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కూచి రాము, సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ, బిసి సెల్ నాయకులు ముసుగు శ్రీనివాసులు, పిన్నదరి మాజీ సర్పంచు విశ్వనాథ్, నిడిగల్లు చంద్రశేఖర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

కనగానపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త


కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వైసిపి మండల నాయకులు అన్నారు. మండలం లోని కోనేటి నాయుని పాళ్యం సచివాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాయాలు, వాలెంటరీ వ్యవస్థ ద్వారా నేరుగా కులాలకు, మతాలకు, పార్టీలకుఅతీతంగా అందరికీ సంక్షేమపథకాలు అమలుచేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే అన్ని విధాలుగా రారస్ట అభివృద్ధి చెందుతుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ మామిళ్లపల్లి అమర్‌నాథ్‌రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ వలగొండ భాస్కర్, జడ్పిటిసి మారుతి ప్రసాద్, ఎంపిపి భాగ్యమ్మ, వైసీపీ నాయకులు గంగుల సుధీర్‌రెడ్డి, ఈఓఆర్డి అనిల్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి చిట్టెమ్మ, సచివాలయ సిబ్బంది నాగభూషణ, లోకేష్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సభ్యత్వంతోనే ఉపాధ్యాయ సంఘాలు బలోపేతం

కనగానపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త


సభ్యత్వం నమోదు చేస్తున్న ఏపిటిఎఫ్ 1938 నాయకులు

సభ్యత్వాల నమోదుతోనే ఉపాధ్యాయ సంఘాల బలోపేతమని మండల ఏపిటిఎఫ్ 1938 నాయకులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పలు పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయుల నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ఇచ్చిన వాగ్దానం మేరకు ఓపియస్‌ను అమలు చేయాలని దీని ద్వారా ఉపాధ్యాయులకు మేలు జరుగుతుందని జిపిఎస్‌ని కాకుండా ఓపిఎస్ పునరుద్దరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 1938 మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు వలగొండ రామలింగయ్య, మంజునాథశెట్టి, రాష్ట్ర కార్యదర్శి విశ్వనాథరెడ్డి, రాష్ట్రకౌన్సిల్ నాయకులు బంగారు రమేష్‌బాబు, జిల్లా కౌన్సిల్ మెంబర్లు కామగొండ యల్లప్ప, నరేంద్రరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ నాయకులు బండారు రమేష్‌బాబు, జిల్లా కౌన్సిల్ మెంబర్లు కామగొండ యల్లప్ప, నరేంద్రరెడ్డి, ఉపాధ్యాయ ప్రగతి ఇన్‌చార్జ్ రమేష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మహ్మద్ బాషా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రఘువీరా ఆశీస్సులతో ముందడుగు కార్యక్రమానికి విశేష స్పందన

**- మాజీ ఎమ్మెల్యే సుధాకర్**

అమరాపురం,నవంబర్ 22,ప్రభాతవార్త:


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుధాకర్

మడకశిర నియోజకవర్గంలోని సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరారెడ్డి ఆశీస్సులతో చేపట్టుతున్న కాంగ్రెస్ పార్టీ ముందడుగు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.సుధాకర్ తెలిపారు.మండల పరిధిలోని బసవనపల్లి,ఆలదపల్లి గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాలలో మండల కాంగ్రెసన పార్టీ అధ్యక్షుడు గురుమూర్తి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముందడుగు కార్యక్రమాన్ని హనుమంతనపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ రఘువీరారెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రతి గ్రామంలోను తమకున్న సాన్నిహిత్యాన్ని బట్టి పార్టీలకు అతీతంగా ప్రతి నాయకుడిని కలుసుకోవడంతో పాటు స్థానికంగా ఉన్న ప్రజలతో మమేకమై కష్టసుఖాలను తెలుసుకోవడమే ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమం నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు గురుమూర్తి,మాజీ సర్పంచ్‌లు నరసింహప్ప,నిద్రగట్ట శ్రీనివాస్,గుణహళ్లి హనుమంతరాయ,మాజీ ఎంపిటిసి రంగారెడ్డి,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ ఎం.నాగరాజు,విశ్వనాథ్,పాపేగౌడ్,హేమరాజు,హనుమంతు,కరియప్ప,చంద్రశేఖర్,నగేస్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కరియమ్మ దేవి నూతన విగ్రహ ప్రతిష్టాపన, ఆంజనేయస్వామి గోపుర స్థాపన

అమరాపురం,నవంబర్ 22,ప్రభాతవార్త:


విగ్రహ ప్రతిష్టాపన దృశ్యం

మండల పరిధిలోని నిద్రగట్ట గ్రామం నందు వెలసిన శ్రీ కరియమ్మ దేవి నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మరియు శ్రీ ఆంజనేయ స్వామి నూతన దేవాలయ గోపుర కళస ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వైభవంగా బుధవారం వేద పండితుల,వేద మంత్రోచ్ఛరణల మధ్య దేవతా కార్యక్రమాలను నిర్వహించారు.ఆలయ నిర్వహకులు మరియు సంబంధిత గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని హోమంతో పాటు విశేష పూజా కార్యక్రమాల్లో పాల్గొని కరియమ్మదేవి విగ్రహ ప్రతిష్టాపన,ఆంజనేయ స్వామి గోపుర కళస ప్రతిష్టాపన నిర్వహించారు.వేద పండితులు హోమం పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పీఎం ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

అమరాపురం,నవంబర్ 22,ప్రభాతవార్త:


ఉచిత సిలిండర్లు పంపిణి దృశ్యం

మండల కేంద్రంలో ఉన్న శ్రీ సాయి దుర్గ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు జిబి శివకుమార్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు బుధవారం పంపిణీ చేశారు.కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకనుగునంగా గ్యాసన సిలిండర్లు తీసుకోలేని 50 మంది లబ్ధిదారులకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద పంపిణి చేశారు.ఈ సందర్భంగా సిబ్బంది గ్యాస్ వాగకంపై లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమం నందు హెచ్ పి గ్యాస్ మేనేజర్ కరుణాకర్,కార్యాలయ సిబ్బంది నాగరాజు,రవికుమార్,సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలు మోసే వయసులో బాల్యవివాహాలు వద్దే వద్దు

అమరాపురం,నవంబర్ 22,ప్రభాతవార్త:


మాట్లాడుతున్న ఎంపిడిఓ దృశ్యం

మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆర్డిటీ,మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ అందరి భాధ్యత అనే కార్యక్రమం నిర్వహించారు.ఆర్డిటీ సెక్టార్ టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా చిన్నారులకు లఘు చిత్రాల ద్వారా ప్రస్తుతం సమాజంలో ఎదురయ్యే సమస్యలను ఎలా ఎదుర్కోనాలి బాల్య వివాహాలు,లైంగిక వేధింపులు విషయాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గుడిబండ సిడిపిఓ పద్మావతి,మండల అభివృద్ధి అధికారి మునిస్వామి,ఎంఈఓ వెంకటరమణ నాయక్,అమరాపురం ఎఎస్ఐ రామాంజనేయులు,కస్తూరిబా పాఠశాల ఎస్ఓ లతశ్రీ తదితరు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలవల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించారు.అడ పిల్లకు 18 సంవత్సరాలు,మగ పిల్లలకు 22 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహ ప్రయాత్నాలు చేయడం ఉత్తమమని తెలియజేశారు.అలా కాకుండా బాల్య వివాహాలు చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చేసుకున్నా,నిర్వహించిన,సహకరించిన,హజరైన ప్రతి ఒక్కరూ శిక్షార్హులు ఇందుకు గాను రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా రెండు విదింప బడతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ గిరియప్ప,ఆర్డిటీ సిఓ చంద్రన్న,ఐసిడిఎస్ సూపర్వైజర్ కమలమ్మ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలు

పుట్టపర్తిరూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త


ప్రమాదంలో గాయపడ్డ యువకుడు రామాంజినేయులు (ఫైల్‌ఫోటో)

పుట్టపర్తి నుండి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రికి వెళ్ళే నాలుగు వరుసల రహదారిలో బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకునికి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల ప్రకారం బుధవారం ఉదయం చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దలకు చెందిన రామాంజినేయులు పుట్టపర్తి నుండి తన స్వగ్రామానికి వెళుతుండగా ఈ ప్రమాదం సంభవించినట్లు తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ యువకుడిని మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు.

05ATP22_05ATP22.qxd 22-11-2023 PM 11:36 Page 1



# స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా ప్రతి పంటకు నష్టపరిహారం ఇవ్వాలి





ధర్నాలో పాల్గొన్న నాయకుల దృశ్యం

అనంతపురం క్లాక్‌టవర్, నవంబర్ 22,ప్రభాతవార్త: కలెక్టర్ ఆఫీస్ వద్ద సిపిఎం వినూత్న ధర్నా పంటనష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.50 వేల రూపాయలు పరిహారం ఇవ్వా లని వాస్తవ సాగులో ఉన్న కౌలు రైతుకు పరిహారం చెల్లించాలని,బ్యాంక్ రైతుల అప్పులు మాఫీ చేసి,ఉపాధి హామీ పనులు 200 రోజులు,రోజు కూలీ రూ.600లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ ఆఫీస్ వద్ద సిపిఎం ధర్నా చేపట్టింది.ఎండిపోయి పత్తి,కంది,వేరుశెనగ పంటలతో నగరంలో ప్రదర్శన చేసి కలెక్టర్ ఆఫీస్ ముందు నిరసన చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పాడ్డాయి. ఆగస్టు,సెప్టెంబర్,అక్టోబర్ నెలల్లో కర్షాలు రాకపోవడంతో వేరుశెనగ,కంది ,పత్తి,ఆముదం,జోన్న,మొక్కజోన్న తదితర పంటలు పూర్తిగా నష్టపోయా యన్నారు.జిల్లాలోని మొత్తం 31 మంలాలకు గాను 28 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం కరువు సహాయ చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.పంటల సాగుకు బ్యాంకులు పెట్టుబడి రుణం ఇవ్వడానికి నిర్ణయించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా పంట నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నాము.వలసలను నివార్చిఎందుకు జాతీయ గ్రామీణ ఉపాదీ హామీ పథకం కింద 200 రోజులు పని,రూ.600 వేతనం ఇవ్వాలి.పంట సాగుచేసిన కౌలు రైతులకే పంటనష్టపరిహారం అందివ్వా లని,రైతుల బ్యాంకు అప్పులు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.కరువు రైతులను,కూలీలను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని డిఆర్‌ఓకు వినతి పత్రం అందజేశారు.నష్టపోయిన ప్రతి పంటకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా పంట నష్టపరిహారం ఇవ్వాలి.పంటనష్ట పరిహారం గరిష్టంగా రెండు హెక్టార్ల వరకు ఇవ్వాలి.పంటసాగు చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు గరిష్టంగా రూ.50 వేలు,వర్షాభావం వల్ల విత్తనం కూడా వేయలేని రైతులకు ఎకరాకు రూ.30 వేలు పరిహారం ఇవ్వాలి.వాస్తవ సాగుదార్లలైన కౌలు రైతులకు పంటనష్టపరిహారం చెల్లించ ాలి.పట్టాణాల్లో ఉపాధి హామి పనులు చేపట్టాలి.రైతు,కౌలు రైతు,వ్యవసాయ కార్మిక కుటుంబాల విద్యార్థుల అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలి.రెవెన్యూ గ్రామాల్లో పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేయాలి.ఆత్మహత్య చేసుకున్న రైతు,కౌలు రైతులకు పది లక్షల రూపాయల పరిహారం చెల్లించాలి.పై డిమాండ్లను పరిష్కరించి జిల్లా ప్రజలను ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లప్ప,బాల రంగయ్య,జిల్లా కమిటీ సభ్యులు రామిరెడ్డి, చంద్రశేఖ ర్‌రెడ్డి,ఆర్‌వి.నాయుడు,మన్నీల రామంజి, తరిమెల నాగరాజు,కృష్ణ మూర్తి,వెంకటనా ారాయణ,ముస్కిన్, బాస్కర్, మండల నాయకులు పోతులయ్య,కుళ్ళాయప్ప, శివశంకర్, చెన్నారెడ్డి, నగర నాయకులు ప్రకాష్, సురేష్, ఇర్ఫాన్, లక్ష్మినారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత బాలికకు న్యాయం చేయలేని వైసిపి ప్రభుత్వం

## - ఏపిపి దంపతులపై కఠిన చర్యలు తీసుకోవాలి - బార్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేస్తాం - డిగ్రీలు రద్దు చేసే వరకు పోరాడుతాం - అఖిలపక్ష సమావేశంలో సంఘటిత పోరుకు పిలుపునిచ్చిన నాయకులు

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త

మైనార్టీ వర్గానికి చెందిన బాధిత మైనర్ బాలికకు న్యాయం చేయలేని అసమర్థ వైసిపి ప్రభుత్వం అని అఖిలపక్షం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు అధ్యక్షతన అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీలతో పాటు పలు మైనార్టీ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ తల్లిదండ్రిలేని మైనల్ బాలికను కార్మిక నిబంధన లకు విరుద్ధంగా పవిత్రమైన న్యాయమూర్తిలో వున్న అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దంపతులు పనిలో పెట్టుకోవడమే కాకుండా పైశాచికంగా ఆ బాలికపై దాడికి తెగబడడం దుర్మార్గపు చర్యన్నారు. చైల్డ్‌రైట్స్ 2005, లేబర్ రైట్స్ 1989 ప్రకారం తక్షణమే ఏపిపి దంపతులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అలాగే వీరిపై బార్ కౌన్సిల్‌లో ఫిర్యాదు చేస్తామన్నారు. మైనర్ బాలికపై దాడికి తెగబడ్డ ఏపిపి దంపతులను వెనుకేసుకొస్తున్న ప్రభుత్వంపై సంఘటిత పోరుకు అఖిలపక్షం నేతలు పిలుపునిచ్చారు. మైనర్ అనాథ బాలికకు న్యాయం జరిగే వరకు అఖిలపక్షం పోరాడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు రాపాక ధనంజయ, కిరణ్‌కుమార్, అవుకు విజయ్‌కుమార్, సిపిఎం నాయకులు రామిరెడ్డి, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, రొళ్ల భాస్కర్, హుస్సేన్, ధరాజ్‌బాష, నగర కార్యదర్శులు కుమ్మర మురళి, అంజి, సంపత్, ఆకుల అశోక్, టిడిపి నాయకులు నరసింహులు, ముక్తార్, జెఎం బాష, టిడిపి సిటీ మైనార్టీ ప్రెసిడెంట్ హజీజ్, ప్రజాసంఘాల నాయకులు జాకీర్‌హుస్సేన్, ఎంఐఎం యూత్‌ఇన్‌చార్జ్ మసూద్‌వలి, ఆప్ యూత్ లీడర్ మసూద్‌వలి, యాంటీ కరప్షన్ ఆఫ్ ప్రెసిడెంట్ మమహ్మద్‌రఫి, హ్యూమన్ రైట్స్ మహిళా నాయకురాలు ముంతాజ్‌బేగం, యాస్మిన్‌భాను, సరస్వతి, జనసేన నాయకులు విజయ్ దేవరాయల్, నౌషాద్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనసేన పార్టీ నగర అధ్యక్షులు పొదిలి బాబురావు

# సమ్మె నోటీసు అందచేసిన అంగన్‌వాడివర్కర్లు

పుట్లూరు, నవంబర్ 22 ప్రభాతవార్త

అంగన్‌వాడి వర్కర్లు, హెల్పర్ల సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇంత వరకు నెరవేరలేదని దీంతో డిసెంబర్ 8 నుండి అం గన్‌వాడీలు నిరవధిక సమ్మె చేయాలని సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టి యు అనుబంధ అంగన్‌వాడి యూనియన్లు నిర్ణయించాయి. కావునా డిసె ంబర్ 8 నుండి నిరవధిక సమ్మె చేస్తామని ఈలోగా వివిధ రూపాల్లో ఆం దోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇందుకు సంబంధించి సమ్మె నోటీ సును బుధవారం స్థానిక సచివాలయంలో అందచేశారు. ఈ సంద ర్భంగా అంగన్‌వాడివర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లా డుతూ ఎన్ని కల ముందు ఇచ్చిన హామీని అంగన్‌వాడిలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాట్యూ టీని మన రాష్ట్రంలో అమలు చేయాలని, రాష్ట్రంలోని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వా లని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలకు పెం చాలని, ఆఖరి వేతనంలో 50 శాతం పెన్షన్ ఇవ్వాలని, సర్వీసులో వుండి మృతి చెందిన అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ కుటుంబంలో ఒకరికి ఉద్యో గం ఇవ్వాలని, బీమా అమలు చేయా లన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాల కు పెంచాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పిం చాలని, వైఎస్ఆర్ సంపూర్ణ పో షణ మెనూ చార్జీలు పెంచాలని తదితర డిమాండ్లు పరిష్కరించా లన్నా రు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్య దర్శులు బేబిరాణి, సుబ్బరావమ్మ, లలితమ్మ, అంగన్‌వాడివర్కర్లు పాల్గొన్నారు.



వినతిపత్రం అందచేస్తున్న అంగన్‌వాడి కార్యకర్తలు

# పని ప్రదేశాల్లో నేమ్ బోర్డులను ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న ఎపిఒ షబ్బీర్‌బాష

యల్లనూరు, నవంబర్ 22 ప్రభాతవార్త

ఉపాధి పనులు చేసే చోట నేమ్ బోర్డులను ఏర్పాటు చేయా లని ఎపిఒ షబ్బీర్‌బాష పేర్కొ న్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాల యంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎపిఒ మాట్లాడుతూ 7 రిజిస్టర్ వర్క్ ఫైల్స్ ఖచ్చితంగా మెయిన్‌టెన్ చేయాలన్నారు. అలాగే మండలంలోని ఎస్‌సి, ఎస్‌టి వారికి జాబ్‌కార్డ్ వుండి పనులకు వెళ్లని వారు వుంటే వారికి పనులు కల్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమ ంలో టెక్నికల్ అసిస్టెంట్లు జయరామ్, ప్రతాప్, శీన, ఆడిల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# సామాజిక సాధికారబస్సుయాత్ర సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి



సభ నిర్వహణపై చర్చిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని వైఎస్ ఆర్ సర్కిల్‌లో ఈ నెల 27వతే దీన జరగనున్న వైసిపి సామా జిక సాధికారబస్సుయాత్ర సభాస్థలిని బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరిశీలించారు. ఇందులో భాగంగా ప్రజలకు ఎలా ంటి ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సభ నిర్వహించాలని ఎమ్మెల్యే వైసిపి నాయకులు, కార్యకర్తలు, అనుచరులకు సూచించారు. ఇందులో ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం వినతులు స్వీకరించడం జరుగుతుందన్నారు. సామా జిక సాధికారబస్సుయాత్రకు సంబంధించి తాడిపత్రిరూరల్, పెద్దపప్పూరు మండలాల వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి చర్చించి విధి విధానాలను ఎమ్మెల్యే కేతిరెడ్డి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే పెద్దారెడి అభిమానులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో గ్రామ రెవెన్యూ సహాయకుడు మృతి

యల్లనూరు, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని బొప్పేపల్లి గ్రామ రెవెన్యూ సహాయకునిగా పనిచేస్తున్న తలారి ఆంజనే యులు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా తహ శీల్దార్ సుమతి గ్రామానికి చేరు కుని ఆంజనే యులు కుటుం బస భ్యులను పరామర్శించి అంత్య క్రియల నిమిత్తం ప్రభుత్వం తరుపున 25 వేల రూపాయలను అందచేశారు.



మృతి చెందిన తలారి ఆంజనేయులు

# ఆంజనేయస్వామి కాలనీలో ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా

యాడికి, నవంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆంజనే య స్వామి కాలనీలో గత వారం రోజు లుగా కొళాయిలకు తాగునీరు రాక ఇబ్బ ంది పడుతూ మంగళవారం కాలనీ వాసులు పంచాయతీ కార్యాల యంలో నిరసన చేసిన విషయం విదితమే. పంచాయతీ ఇఒ ఎర్రి స్వామి మాట్లా డుతూ ఆంజనేయ స్వామి కాలనీకి చైతన్య హిల్స్ వద్ద వున్న మోటర్ ద్వారా నీటిని పంపింగ్ చేస్తున్నట్లు తెలిపారు. వారం రోజుల క్రితం దుండగులు కేబుల్ వైరు దొంగలించడంతో సమస్య వచ్చిందన్నారు. కేబుల్‌వైర్ తెప్పించినట్లు మరమ్మతు కార్యక్రమాలు చేపట్టినట్లు రెండు రోజుల్లో కాలనీవాసులకు నీరు అందుతుందని అంతవరకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



ట్యాంకర్ వద్ద నీటిని పట్టుకుంటున్న కాలనీవాసులు

# 12వవార్డులో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ



కార్యక్రమంలో పాల్గొన్న వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని 12వ వార్డు సిపిఐ కాలనీ, గణేష్ నగర్, నంద్యాలరోడ్డు ప్రాంతాల్లో బుధవారం బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన మున్సిపల్ వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అమలు చేయనున్న మేనిఫెస్టోను వివరిస్తూ ప్రజల సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్ర మంలో పెద్దఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశానికి హాజరైన పూల

తనకల్లు, నవంబర్ 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ నందు వైసిపి కార్యకర్త యల్లప్ప కుమారుడు శ్రీనివాసులు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి రాష్ట్ర సిఈసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవ్వడం జరిగింది. పూల శ్రీనివాసరెడ్డికి కొక్క ంటి క్రాస్ వైసిపి కార్య కర్తలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని బాణా సంచా పేల్చి పూలమా లలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పూలశ్రీనివాసరెడ్డిని పూలమాలలతో సత్కరిస్తున్న శ్రీనివాసులు



పూలశ్రీనివాసరెడ్డిని పూలమాలలతో సత్కరిస్తున్న శ్రీనివాసులు

# ఉపాధి పనులు నాణ్యతగా ఉండాలి



కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

ఓబుళదేవరచెరువు, నవంబర్ 22, ప్రభాతవార్త : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులు నాణ్యతగా, పారదర్శకంగా ప్రభుత్వ లక్ష్యానికి

అనుగుణంగా చేయించాలని ఎంపీడీఓ వరలక్ష్మి క్షేత్ర స్థాయి సిబ్బందిని ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని కొండకమర్ల పంచాయితీ నాయనాకోట తాండాలో చేపడుతున్న ఉపాధి పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మస్టర్లను తనిఖీ చేసి కూలీలతో ఉపాధి పనుల ఆవశ్యకతను వివరించారు. అనంతరం ఉపాధి సిబ్బందితో మాట్లాడుతూ... జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వంద రోజులకు తగ్గకుండా పని కల్పించాలన్నారు. ప్రతి పంచాయితీలో 500 మంది ఉపాధి కూలీలు పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి నిర్మాణ లబ్ధిదారులకు 90 రోజుల మస్టర్ వేసి రూ 24430 ఉపాధి హామీ పథకం నిధుల త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలన్నారు. 2024 ఆర్థిక సంవత్సరానికి గాను రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించాలని సాంకేతిక సహాయకులను సూచించారు. ఎంపీడీఓ వెంట ఏపిఓ సోమశేఖర్‌రెడ్డి, సాంకేతిక సహాయకులు రాజారెడ్డి, చంద్రారెడ్డి, ఏపిడి అసిస్టెంట్ ప్రతాప్‌రెడ్డి, క్షేత్ర సహాయకులు శంకర్‌నాయక్, మధుసూదన్‌రెడ్డిలు ఉన్నారు.

# వివాహానికి హాజరైన రమేష్‌రెడ్డి



వధూవరులతో రమేష్‌రెడ

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణం పుట్లూరు రోడ్డులోని ఎన్ఆర్ ఫంక్షన్‌హాల్ లో బుధవారం జరిగిన వివాహ వేడుకకు వైకాపా రాష్ట్ర కార్య దర్శి కొనుదుల రమేష్‌రెడ్డి ము ఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా ఆయన పట్టణంలోని శివాలయంరోడ్డులో వెలసిన శ్రీఅయ్యప్పస్వామిని దర్శించుకున్నారు. ఆయన వెంట పలువురు వైసిపి కార్యకర్తలు వున్నారు.

# ముఖ్యమంత్రి జగనే మా భవిష్యత్తు



కార్యక్రమంలో పాల్గొన్న జావిద్‌ఖాద్రీ

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త

పట్టణంలోని జయనగర్ కాలనీలోని సచివాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలని కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి వైసిపి పట్టణ అధ్యక్షులు జావిద్ ఖాద్రీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల వద్దకే పరిపాలన తీసుకొచ్చే విధానం ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఇలాంటి ముఖ్య మంత్రి మళ్లీ రావా లన్నారు. ఇందులో భాగంగా సచివాల యం పరిధిలో లబ్దిదారులకు 16,56 ,62,466 రూపాయలు ప్రత్యక్షంగా, పరోక్షంగా 6,54,49,229 రూపా యలు మొత్తం 23,11,11,695 కోట్ల లబ్ది చేకూరిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సహాయం మరువలేమని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించుకోవడం మనందరి బాధ్యతని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సూరి, వాసు, బాలిరెడ్డి, బాబయ్య, రవి, మహిళా నాయకురాలు షరీఫా, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసిన కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి



ఆర్థిక సాయం అందచేస్తున్న సోమశేఖర్‌రెడ్డి

అమడగూరు, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని జెకెపల్లి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తల ఎరికల ఉత్తప్ప రెండు రోజుల క్రితం మోటర్‌సైకిల్ అదుపుతప్పి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైసిపి సిఈసి సభ్యులు డాక్టర్ కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి గ్రామానికి చేరుకుని ఎరికల ఉత్తప్ప ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించి ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఉత్తప్ప కుమారుడు 9వ తరగతి చదువుతుండడంతో అతని ఉన్నత చదువుల బాధ్యతను కూడా సోమశేఖర్‌రెడ్డి తీసుకోవడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్ ్తం చేశారు. అదేవిధంగా కందుకూరుపల్లి గ్రామానికి చెందిన బలిజ రామచంద్ర ఇటీవల పాముకాటుతో మృతి చెందడంతో ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. వైసిపి కార్యకర్తలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎల్లప్పుడు మంచి చేస్తారని ఆయన అడుగుజాడల్లో తాము కూడా నడుచుకుంటామని ఆయన నాయకులు, కార్యకర్తలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ నక్కలచిన్నప్ప, ఎంపిటిసి నాగరాజు, సచివాలయం కన్వీనర్ జయప్ప, లక్ష్మినారాయణరెడ్డి, రాజన్న, ఈశ్వరయ్య, సురేంద్రరెడ్డి, రంగారెడ్డి, సిద్ధారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బైకు ర్యాలీ ప్రారంభం




మాట్లాడుతున్న బిజెపి పార్టీ నాయకులు

కదిరి, నవంబర్ 22 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ అధ్యక్షులు గుడిసె దేవానంద్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయం వద్ద మోడీ దళిత బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వేఖర్ పాల్గొన్నారు. అంబేద్కర్ సర్కిల్ వరకు బైకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగం విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మో ర్చ జిల్లా అధ్యక్షులు ఆనంద్, నాయకులు అశోక్, వేణుగోపాల్‌రెడ్డి, ర వీంద్రనాయుడు, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

# పూలే విగ్రహం ఏర్పాటు పూలే విగ్రహం ఏర్పాటు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి, పైలా నరసింహయ్యలు

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త

పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహ ఏర్పా టు పనులను బుధవారం ఎమ్మె ల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరిశీలిం చారు. తాడిపత్రి పట్టణం లోని నూతన కూరగాయల మార్కెట్ వద్ద సిబిరోడ్డు డివైడర్ మధ్య మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహా న్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన పనులను వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యతో కలిసి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరిశీలించారు.

# వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే కేతిరెడ్డి



వధూవరులతో ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం జరిగిన వివాహ వేడుకకు ఎమ్మె ల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యేతో పాటు పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

